రాగం : తాళం : గానం :
రచన : డా॥ సి. నారాయణరెడ్డి సంగీతం : కె. రామాచారి

# 73. గళముంటే

ప ॥ గళముంటే స్వరవిహంగం ఎగరదా
గాంధర్వం జగతి సర్వం విరియదా ॥ గళముంటే ॥

చ ॥1 త్యాగయ్య కృతిలో ప్రణవరుతిలో తన్మయించే వేళ
తాన్‌సేను శృతిలో తరళగతిలో తానమాడేవేళ
మోళ్ళకు ప్రాణం రాళ్ళకు గానం మోసులు వేస్తుంటే
ఆవధులు దాటిన కవితాలాపన కువకువలిడుతుంటే
జగమంతా అమృత ఝురిలా పొంగదా
జనమంతా మొయిలు తెరలా పొరలదా ॥ గళముంటే ॥

చ ॥2 దరిలేని కడలి తరలి తరలి ఊరిమి నవ్వేవేళ
వెదురింట తూలి వెర్రిగాలి వేణువయ్యేవేళ
కోరిక కొమ్మకు వేడుక రెమ్మకు కోకిల పుదుతుంటే
నడవని మట్టికి కదలని గుట్టకు అడుగులు పడుతుంటే
ప్రతి మనసు గేయకావ్యం రాయదా
ప్రతి తనువు మౌన నాట్యం చేయదా ॥ గళముంటే ॥

చ ॥3 గాసానీద పాదాస గపదనిదా ససగగ పపదద నిని
సానీదాప గాపాగ సగసనిసా ససనిని దదపపగగ
సగసగాగాగ గపగపాపాప పదపదాదాని సనిదనిదపగస
ససస ససస సగసగ పగసగ ససస గగగ పపప దదద నిదపగ
గగగగ గగగగ గపగప గపగప గగగ పపప దదద నినిని సనిదప
పపప పపప దదద దదద నినిని నినిని ససస ససస
గా....... ంధర్వం జగతి సర్వం విరియదా ॥ గళముంటే ॥